నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం

నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని తూనికలు కొలతల శాఖ జిల్లా అధికారి పి సుధాకర్ హెచ్చరించారు. గురువారం 6 ప్రత్యేక బృందాలతో నగరంలోని పలు ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించారు. ఎస్వి మార్కెట్, గోకవరంబస్ స్టాండ్, జెన్ రోడ్, రామదాసు పేట, కొంతమూరు, గాడాల, రాజానగరంలో తనిఖీలు నిర్వహించారు. గ్యాస్, వంట నూనెలు, నిత్యావసరాలు విక్రయించే సూపర్ మార్కెట్లు, రైస్, జనరల్ స్టోర్స్, పండ్లుకూరగాయల దుకాణాలపై ప్రత్యేకదాడులు నిర్వహించారు. లీగల్ మెట్రాలజీ చట్టం 2009 నియమావళి ఉల్లంగించిన వారిపై 24 కేసులు నమోదు చేశారు. ఈ దాడుల్లో పి.సుధాకర్, ఎన్.జనార్ధన రావు, శామ్యూల్ రాజు, రాజేష్, సలీం, సరోజిని, ప్రసాద్, శివ బాలాజీ, కుటుంబరావ్, నాగేంద్ర కుమార్, మోహన్ పాల్గొన్నారు.

జోరుగా రాజకీయ పార్టీల సర్వేలు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

ఎన్నికల ప్రకటనకు ముందే ఎన్నికల సందడి మొదలైంది. ఒక వైపు అధికార పార్టీ దాదాపుగా అభ్యర్థులను ఖరారు చేయడంతో ప్రచార జోరు ఊపందుకుంది. మరోవైపు ప్రతిపక్ష టిడిపి, జనసేన పార్టీల అధినేతలు జోరుగా బహిరంగ సభలు నిర్వహిస్తున్నారు. అధికార వైసిపి పార్టీతో పాటు ప్రధాన ప్రతిపక్షాలైన, టిడిపి, బిజెపిలు రహస్యంగా ఇప్పటికే పలు దఫాలు సర్వేలు నిర్వహించిన విషయం విదితమే. అభ్యర్థుల ఎంపికతో మొదలై ఫలితాల వరకూ పూర్తిగా సర్వేల రిపోర్టుపైనే ఆధారపడటం సిట్టింగ్‌లు, ఆశావహులకు మింగుడు పడటంలేదు. ప్రజల నాడి తెలుసుకునేందుకు అంటూ కొన్ని సంస్థలు పల్లెలను, పట్టణాలలో వేర్వేరుగా జల్లెడ పట్టాయి. ఫోన్‌ల ద్వారా, రాతపూర్వక పద్ధతుల్లో సర్వేలు జరిగాయి. ఎన్నికలకు కేవలం నెల మాత్రమే ఉందనే సంకేతాలు విన్పిస్తున్న నేపథ్యంలో మరింత ప్రాధాన్యత సంతరించుకున్నాయి. మరోవైపు సిట్టింగ్‌లు తాము ఎక్కడున్నాం. ప్రత్యర్థి ఎవరు.. ఏ రీతిలో ముందుకు వెళ్లాలనే ప్రశ్నలతో ఏజెన్సీలను ఆరా తీస్తున్నారు. వైసిపి ఇప్పటికే ఐ ప్యాక్ సంస్థ ద్వారా సర్వే పూర్తి చేసిన విషయం విదితమే. ఆ ఫలితాలతో ఏకీభవించని నేతలు ప్రత్యేకంగా ఎవరికి వారే ఇతర ఏజెన్సీలను రంగంలోకి దింపి గెలుపోటములపై సర్వే చేయిస్తున్నారు. టిడిపి

సైతం అదే విధానం అమలు చేస్తోంది. వాయిస్ కాల్స్ ద్వారా సర్వే ప్రారంభించింది. టిడిపి కార్యాలయం నుంచి తొలుత కాల్ చేస్తున్నారు. కొద్ది సేపట్లో తమ పార్టీ అధినేత చేస్తారని కాలర్‌ను సిద్ధంగా ఉండాలని కోరుతున్నారు. ఆపై కొంత సమయానికి అధినేత ఫోన్ ద్వారా అభ్యర్థి పేరు తెలిపి ఏకీభవిస్తున్నారా..? వ్యతిరేకిస్తున్నారా..? అంటూ ప్రజాభిప్రాయం కోరుతున్నారు. అదే విధంగా జనసేన, బిజెపి స్థానిక నేతలు ఇప్పటికే సీట్ల కోసం సిగపట్లు మరింత ఊపందుకున్నాయి. అధినేతల ప్రకటన కోసం ఎదురు చూస్తున్నారు. అధికార పార్టీ రెండోసారి అధికారంలోకి రావటమే లక్ష్యంగా పావులు కదుపుతున్న విషయం విదితమే. అందులో భాగంగా డోకా లేదు అనుకున్న ఎంఎల్‌ఎలకు ఇప్పటికే నియోజకవర్గ ఇన్‌ఛార్జిల పేరుతో సీటు ఖరారు చేసింది. కొందరిని పిలిపించి సర్వే రిపోర్టులను వారికి అందించింది. మరొక నియోజకవర్గం తప్పదనడంతో పలువురు సిట్టింగ్‌లు అంగీకరించక తప్పలేదు. వచ్చే ఎన్నికల్లో ఇబ్బందే.. ఏ మాత్రం పనికిరారు అనుకున్న అభ్యర్థులకు సంబంధించి వారికి ఇప్పటికీ స్పష్టత ఇవ్వలేదు. తాజాగా అధికార పార్టీ సంక్షేమ పథకాల వేగం పెంచింది. ప్రతిపక్ష టిడిపి తొలిదశ మేనిఫెస్టో ప్రకటించింది. దీంతో గ్రౌండ్ లెవల్‌లో పరిస్థితి కొంత మెరుగుపడినట్లు ఆయా పార్టీల ప్రతినిధులు భావిస్తున్నారు.

నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

నల్ల బ్యాడ్జీలతో నిరసన

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

ఎపి జెఎసి కన్వీనర్ ఎస్.జైకుమార్ జిల్లా ఉపాధ్యక్షుడు పి.రాజబాబు ఆధ్వర్యంలో ధవళేశ్వరంలోని అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్ వద్ద గురువారం భోజన విరామ సమయంలో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘ నాయకులు బి.లక్ష్మణుడు, పి శేషుకుమార్, ఆదిత్య, ఎం.సతీష్, సయ్యద్ బాజీ, శ్రీనివాస రాజు, ఎస్.వాసుదేవి, ఎ.సాయిరాం, షైనీ, వి.వెంకటేశ్వర రావు డి.కృపారావు, రామభద్రరావు మాట్లాడారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికులు హక్కుల సాధనకు ఐక్యంగా పోరాడాలన్నారు.

చిత్రలేఖన పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-గోకవరం

ఆర్‌టిసి రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా నిర్వహించిన డ్రాయింగ్ పోటీల్లో గోకవరం జూనియర్ కళాశాల విద్యార్థులు బహుమతులు సాధించారు. గోకవరం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని మల్లా ఆదిలక్ష్మి ప్రథమ బహుమతి, గోకవరం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని బత్తిన ప్రియా జాస్మిన్ ద్వితీయ బహుమతి సాధించినట్లు గోకవరం డిపో మేనేజర్ రామన్న దొర తెలిపారు. గురువారం రాజమహేంద్రవరం ఎపిఎస్‌ఆర్‌టిసి రీజినల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా సీనియర్ సివిల్ జడ్జి డిఎల్‌ఎస్‌ఎ కార్యదర్శి కె.ప్రత్యూష కుమారి విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. 414 మంది విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించగా వారిలో 24 మంది విద్యార్థులు ప్రథమ, ద్వితీయ స్థానాలు కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిటిఐ కెవి.కృష్ణారావు, ఆర్టీసి అధికారులు కె.షర్మిలా అశోక్, ఎస్‌కె.షబ్నం, వైవిబిఎన్.కుమార్, ఎం.రామ్‌కుమార్ పాల్గొన్నారు.

స్ట్రాంగ్ రూమ్స్ వద్ద కట్టుదిట్టమైన భద్రత

ప్రజాశక్తి-గోపాలపురం

సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు ఇవిఎం అనుబంధ యూనిట్స్, పోలింగ్ మెటీరియల్ భద్రపరిచి, పోలింగ్ సామాగ్రి పంపిణీకి కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి కె.మాధవీలత ఆదేశించారు. గురువారం స్థానిక నియోజకవర్గం కోసం ప్రతిపాదించిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని, స్ట్రాంగ్ రూమ్‌ను రిటర్నింగ్ అధికారి కె.శివ జ్యోతి, ఇతర అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణ, ఓటింగ్ ప్రక్రియ సజావుగా నిర్వహించే క్రమంలో ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించేందుకు సన్నాహాల్లో భాగంగా గోపాలపురం బిఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాలను నియోజకవర్గం పరిధిలో పరిశీలించినట్లు తెలిపారు. ఈ కేంద్రం నుంచి గోపాలపురం నియోజకవర్గంలో ఉన్న అన్ని పోలింగ్ కేంద్రాలకూ పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన ఇవిఎం పరికరాలు, ఇతర పోలింగ్ మెటీరియల్ పంపిస్తామని, ఇందుకోసం అనువైన భవనాన్ని ఎంపిక చేయాలన్నారు. అదే ఆవరణలో తాత్కాలిక స్ట్రాంగ్ రూమ్ కూడా ఏర్పాటు చేయాలన్నారు. స్ట్రాంగ్ రూమ్ నుంచి పోలింగ్ కేంద్రాల వారీగా సెక్టర్లను ఏర్పాటు చేసి, ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులకి వాటినీ అప్పగిస్తామన్నారు. ఇందుకు అనుగుణంగా రూట్ మ్యాప్ ప్రకారం ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆర్‌ఒ కె.శివ జ్యోతి, డిప్యూటీ తహసీల్దార్ ఎస్.కృష్ణ, అధికారులు పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ మాధవీలత

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ మాధవీలత

వేడుకగా 'వాలంటీర్లకు వందనం'

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

కలెక్టరేట్ సమావేశ మందిరంలో గురువారం వాలంటీర్లకు వందనం కార్యక్రమం వేడుకగా నిర్వహించారు. మంత్రి వేణుగోపాలకృష్ణ, హౌసింగ్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ షర్మిళా రెడ్డి, జెసి తేజ్ భరత్, డిఎల్‌డిఒ వి.శాంత మణి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి వేణు మాట్లాడుతూ జగనన్న వాలంటీర్లు మానస పుత్రికలు అన్నారు. వాలంటీర్లు వ్యవస్థ ప్రపంచం మెచ్చుకున్న గొప్ప వ్యవస్థ అన్నారు. ఈ ఆలోచన ద్వారా అర్హులకు సంక్షేమ పథకాలు సకాలంలో అందించడం సాధ్యం అయ్యిందన్నారు. రాబోయే వారం రోజులూ రోజులూ నియోజకవర్గ స్థాయిలో వాలంటీర్లకు సన్మాన కార్యక్రమాలు ఉంటాయన్నారు. నియోజకవర్గ స్థాయిలో ఐదుగురు వాలంటీర్లకు సేవా వజ్ర అవార్డులు ప్రదానం చేసి నగదు రూపంలో రూ.45 వేలు చొప్పున, మండల, మున్సిపాలిటీల్లో 15 మంది వాలంటీర్లకు సేవా రత్న అవార్డులతో పాటు రూ.30 వేలు, మిగిలిన వాలంటీర్లలందరికీ సేవామిత్ర అవార్డు రూ.15 వేలు అందిస్తారని తెలిపారు.

రోడ్డు భద్రత మాసోత్సవాల ముగింపు

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

రాజమహేంద్రవరం ఆర్టీసి డిపో గ్యారేజీలో గురువారం రోడ్డు భద్రతా మాసోత్సవాల ముగింపు సభ నిర్వహించారు. ఈ సభలో న్యాయ సేవాధికార సంస్థ సెక్రెటరీ ప్రత్యూష కుమారి మాట్లాడుతూ రోడ్డు భద్రత అనేది పెద్ద వాహనాలను నడిపే డ్రైవర్లదే బాధ్యత కాదని, పాదచారుల నుంచి సైకిలు, బైకులు, కార్లు మొదలైన వాటిపై కూడా ఉందన్నారు. రోడ్డును ఉపయోగించే ప్రతి ఒక్కరిది బాధ్యతే అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ రోడ్డు సంకేతాలు, నియమ నిబంధనలు పాటిస్తూ అప్రమత్తంగా ఉంటే ప్రమాదాలను నివారించవచ్చునని పేర్కొన్నారు. సభలో జిల్లాలోని నాలుగు రాజమహేంద్రవరం, కొవ్వూరు, నిడదవోలు, గోకవరం డిపోలకు సంబంధించిన ప్రమాద రహిత డ్రైవర్లను ఎంపిక చేసి, మొత్తం 15 మందికి నగదు బహుమతు అందజేసి వారి కుటుంబ సభ్యులతో సన్మానించారు. ఆర్టీసి జిల్లా ప్రజా రవాణా అధికారి కె.షర్మిలా అశోక్, ఎంవిఐ ఎంసంపత్ కుమార్ పాల్గొన్నారు.

డ్రైవర్లను సన్మానిస్తున్న ప్రత్యూష కుమారి

భార్యను హత్య చేసి.. భర్త ఆత్మహత్య

ప్రజాశక్తి-కడియం

ప్రేమించి పెళ్లి చేసుకుని పదహారేళ్ల కాపురం చేసిన ఆ దంపతుల మధ్య అనుమానం పెనుభూతమయ్యింది. భార్యను కత్తితో గొంతు కోసి పురుగుల మందు తాగి భర్త ఆత్మహత్య చేసుకున్న సంఘటన కడియపు సావరంలో గురువారం సంచలనం రేపింది. గ్రామానికి చెందిన దూళ్ల సత్యశ్రీ (35), సూర్యప్రకాష్ (38) 16 ఏళ్ల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నారు. వీరికి బాబు, పాప ఉన్నారు. కొన్నేళ్లు వీరి కాపురం సజావుగానే సాగింది. భార్యపై అనుమానంతో ఇటీవల మూడు నెలలుగా సూర్యప్రకాష్ గొడవ పడుతున్నాడు. పెద్దల సమక్షంలో వీరి మధ్య రాజీ కుదిర్చినా ప్రయోజనం లేకపోయింది. సూర్యప్రకాష్‌కు భార్యపై అనుమానం ఎక్కువ కావడంతో గురువారం తెల్లవారుజామున సత్యశ్రీని భర్త సూర్యప్రకాష్ చాకుతో గొంతు కోసి దారుణంగా హత్య చేశాడు. అనంతరం అతడు సమీప పొలాల్లోకి వెళ్లి పురుగులమందు తాగి అపస్మారక స్థితిలో చేరాడు. స్థానికులు గమనించి అతడిని భార్య మృతదేహంతో పాటు అంబులెన్స్‌లో రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందినట్లు కడియం సిఐ బి.తులసీధర్ తెలిపారు. సౌత్ జోన్ డిఎస్‌పి అంబికా ప్రసాద్ సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు.

సత్యశ్రీ మృతదేహం

రత్నకుమారి సేవలు ప్రశంసనీయం

ప్రజాశక్తి-కడియం

కడియం ఎంపిడిఒగా సుదీర్ఘ కాలం పనిచేసిన కె. రత్నకుమారి సేవలు ప్రశంసనీయమని పలువురు నాయకులు పేర్కొన్నారు. ఎన్నికల నేపథ్యంలో సాధారణ బదిలీల్లో భాగంగా రత్నకుమారి కృష్ణా జిల్లాకు బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా రత్నకుమారికి గురువారం ఘనంగా వీడ్కోలు పలికారు. ఎంపిపి వెలుగుబంటిప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ సన్మాన కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షుడు యాదల సతీష్ చంద్ర స్టాలిన్, మాధవరాయుడుపాలెం సర్పంచ్ అన్నందేవుల చంటి, వైసిపి రాష్ట్ర కార్యదర్శి గిరజాల బాబు, మండల పరిషత్ ఉపాధ్యక్షులు కలిదిండి విశాలాక్షి, ఎంపిడిఒ డి.రాజ్‌మనోజ్ పూలమాలలు, శాలువలతో ఘనంగా సత్కరించారు. కొత్తగా బాధ్యతలు చేపట్టిన ఎంపిడిఒ డి.రాజ్‌మనోజ్, ఇఒపిఆర్‌డి విక్టర్‌బాబును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ లజపతిరాయ్, మండల ఇంజనీరింగ్ అధికారి సిహెచ్ త్రిమూర్తులు, మండల వ్యవసాయ శాఖ అధికారి ద్వారకాదేవి, ఉద్యాన అధికారి సుధీర్ కుమార్ పాల్గొన్నారు.

కార్టూ'నిజం'

కరపత్రాలు ప్రదర్శిస్తున్న కార్మికులు

సమ్మె విజయవంతానికి పిలుపు

ప్రజాశక్తి-తాళ్లపూడి

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 16న జరగనున్న దేశవ్యాప్త కార్మికుల సమ్మె, గ్రామీణ బంద్‌లో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం.సుందరబాబు పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని పలు పలు గ్రామాల్లో ఆయన పర్యటిస్తూ సమ్మె, బంద్ గురించి ప్రజలకు కార్మికులకు వివరించారు. కరపత్రాలు పంపిణీ చేశారు. సందర్భంగా తాళ్లపూడి బస్టాండ్ సెంటర్లో రైస్ మిల్లు కార్మిక సంఘం అధ్యక్షులు సుంకర వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సుందరబాబు, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు వై.నరసింహమూర్తి మాట్లాడారు.

వృద్ధులకు అన్నదానం

ప్రజాశక్తి -దేవరపల్లి

మండలంలోని కృష్ణంపాలెంలోని అనాథ వృద్ధాశ్రమంలో మోటివేషనల్ స్పీకర్ సుంకవల్లి సత్తిరాజు తన జన్మదినోత్సవ సందర్భంగా అన్నదానం నిర్వహించారు. నేటి ప్రపంచంలో ఆత్మీయతలు కత్రిమంగా తయారైపోతున్నాయని, మానవ సంబంధాలు అదశ్యమైపోతున్నాయని, జీవిత చరమాంక దశలో వృద్ధుల అగచాట్లకు, కన్నీటి కథలకు మానవత్వం లేని సంతానమే మూలకారణమని పేర్కొన్నారు. వద్ధాప్యం ఏ ఒక్కరికీ శాపం కారాదని, జీవితపు ఆఖరి మజిలీ ప్రశాంతమైన వాతావరణంలో, అప్యాయతల మధ్య ఆనందంగా సాగాలని, కాని ప్రస్తుత పరిస్థితులు తద్విరుద్ధంగా ఉన్నాయని కనిపెంచిన తల్లిదండ్రులను భారంగా భావించి వదిలించుకోవడం వలన వద్ధాశ్రమాలు అండగా నిలుస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ ట్రస్టీ జి.శ్యామలా దేవి పాల్గొన్నారు.

ఘనంగా చెల్లుబోయిన నరేన్ పుట్టిన రోజు

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

బిసి సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన వేణు తనయుడు నరేన్ పుట్టినరోజు వేడుకలు వైసిపి వికలాంగుల సెల్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సెల్ జిల్లా అధ్యక్షుడు ముత్యాల పోసి కుమార్ మాట్లాడుతూ నరేన్ రాజకీయంగా ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలివెల రాజు, ఖండవల్లి భరత్ కుమార్, కండెల్లి వీర రామసాగర్ పాల్గొన్నారు.

కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎంఎల్‌ఎ వెంకట్రావు

జాలాది కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి-చాగల్లు

మల్లవరం గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన సిఐఎస్‌ఎఫ్ ఉద్యోగి జాలాది శిరీష్ కుమార్ కుటుంబ సభ్యులను గురువారం వైసిపి కొవ్వూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి, గోపాలపురం ఎంఎల్‌ఎ తలారి వెంకట్రావు పరామర్శించారు. ఎంపిపి మట్టా వీరాస్వామి, వైసిపి మండల అధ్యక్షుడు సిహెచ్.దుర్గా మల్లేశ్వర రావు ఆయన వెంట ఉన్నారు.

డిగ్రీ కళాశాల పరిశీలన

ప్రజాశక్తి-చాగల్లు

ఎపిపిఎస్‌సి గ్రూప్-2 సర్వీసెస్ ఎగ్జామ్స్‌కు లైజన్ ఆఫీసర్‌గా నియమితులైన ఎంపిడిఒ ఎన్.బుజ్జి నిడదవోలు శ్రీవెల్లపూడి రామకృష్ణ గవర్నమెంట్ డిగ్రీ కాలేజీను గురువారం పరిశీలించారు. కాలేజీలో సదుపాయాల గురించి ఛీఫ్ సూపర్వైజర్ ఎ.నాగేశ్వరావును అడిగి తెలుసుకున్నారు.

ఇన్‌స్పైర్ విజ్ఞాన ప్రదర్శనతో స్ఫూర్తి

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

పాఠశాల స్థాయిలో తయారు చేసిన ఆవిష్కరణలు భవిష్యత్‌లో ఎందరికో స్ఫూర్తి నిచ్చే విధంగా ఉండాలని ఎంపీ మార్గాని భరత్‌రామ్ అన్నారు. లలితానగర్‌లోని సిజిటిఎం ఉన్నత పాఠశాలలో 2022-23 జిల్లాస్థాయి ఇన్‌స్పైర్ విజ్ఞాన శాస్త్ర ప్రదర్శనను జెసి తేజ్ భరత్, హౌసింగ్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ మేడపాటి షర్మిళారెడ్డితో కలిసి గురువారం ఎంపీ భరత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాస్త్ర విజ్ఞాన రంగంలో భారత్ ఎన్నో విజయాలు సాధిస్తూ.. ప్రపంచ దేశాలకు గట్టి పోటీ ఇస్తోందన్నారు. విద్య మాత్రమే మనకున్న ఆస్తి అని దాన్ని ఎవరూ దొంగలించ లేరని చెప్పారు. ప్రతి విద్యార్థీ లక్ష్యసాధనకు పట్టుదలగా కృషి చేస్తే వాటంతట అవే వారి దరి చేరతాయన్నారు. భవిష్యత్తులో ఏమి చేయదలచుకున్నామో విద్యార్థులు విద్యాభ్యాసం నుంచి ప్రణాళికలు రూపొందించుకుని లక్ష్యాలను నిర్దేశించుకుంటే తప్పకుండా విజయం సాధిస్తారని చెప్పారు. ఆ దిశగా విద్యార్థులు ఉన్నత ఆశయాలతో రాణించాలని సూచించారు. విద్యా శాఖను అభినందిస్తూ విద్యార్థులు వారు ఆసక్తి చూపుతున్న అంశాలపై స్ఫూర్తి నిచ్చే విధంగా అధ్యాపకులు తోడ్పాటు నిచ్చే విధంగా కృషి చేయాలని సూచించారు. జాయింట్ కలెక్టర్ ఎన్.తేజ్ భరత్ మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుండే విద్యార్థులు శాస్త్ర విజ్ఞానం పట్ల ఆసక్తిని పెంచుకోవాలన్నారు. ప్రతి విద్యార్థికి మనం అన్ని సౌకర్యాలతో కూడిన విద్యను అందిస్తే సాంకేతికంగా విద్యార్థులు అద్భుతాలు సృష్టిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ ఆకుల వీర్రాజు, ఎపి స్టేట్ హజ్ కమిటీ సభ్యుడు మహ్మద్ ఇబాదుల్లా, స్టేట్ మైనారిటీస్ కార్పొరేషన్ వైస్ చైర్మన్ షేక్ నిజాముద్దీన్, ఇన్‌స్పైర్ మనక్ జాతీయ స్థాయి పరిశీలకులు బెనర్జీ, జిల్లా పాఠశాల విద్యా శాఖాధికారి కె.వాసుదేవరావు, ఉప విద్యా శాఖాధికారి ఇవిబిఎస్.నారాయణ, అర్బన్ రేంజ్ డిఐ. బి.దిలీప్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ప్రదర్శనను ప్రారంభిస్తున్న ఎంపీ భరత్

ఎలక్టోరల్ బాండ్ల రద్దుపై సిపిఎం హర్షం

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం

ఎలక్టోరల్ బాండ్స్ పథకాన్ని రాజ్యాంగ ధర్మాసనం రద్దు చేయడాన్ని స్వాగతిస్తున్నామని సిపిఎం జిల్లా కార్యదర్శి టి.అరుణ్ తెలిపారు. పార్టీ కార్యాలయంలో గురువారం ఆయన మాట్లాడారు. ఎలక్టోరల్ బాండ్ల పథకం అనామక స్వభావం కారణంగా సమాచార హక్కును ఉల్లంఘిస్తోందని, తద్వారా రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1)(ఎ) ప్రకారం వాక్ స్వాతంత్ర్యం, భావవ్యక్తీకరణను దెబ్బ తీస్తోందని కోర్టు పేర్కొన్నట్టు తెలిపారు. ఎలక్టోరల్ బాండ్స్ స్కీమ్, ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 139 ద్వారా సవరించిన సెక్షన్ 29(1)(సి) మరియు ఫైనాన్స్ యాక్ట్ 2017 ద్వారా సవరించబడిన సెక్షన్ 13(బి) ఆర్టికల్ 19(1)(ఎ)ని ఉల్లంఘిస్తోందని తీర్పులో పేర్కొన్నట్టు వివరించారు. ఎలక్టోరల్ బాండ్లను జారీ చేసే బ్యాంకు, అంటే స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) ఎలక్టోరల్ బాండ్లను స్వీకరించిన రాజకీయ పార్టీల వివరాలను, అందిన అన్ని వివరాలనూ మార్చి 6 లోగా భారత ఎన్నికల కమిషన్‌కు సమర్పించాలని కోర్టు ఆదేశించిందన్నారు. మార్చి 13 నాటికి కమిషన్ తన అధికారిక వెబ్‌సైట్‌లో అటువంటి వివరాలను ప్రచురించాలని, రాజకీయ పార్టీలు ఎలక్టోరల్ బాండ్ మొత్తాన్ని కొనుగోలుదారుల ఖాతాకు తిరిగి చెల్లించాలని కోర్టు ఆదేశించినట్టు చెప్పారు. ఈ సమావేశంలో సిపిఎం నగర కార్యదర్శి బి.పవన్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న అరుణ్

9 గంటలు విద్యుత్ అందించాలి

ప్రజాశక్తి-గోకవరం

విద్యుత్ సరఫరా సక్రమంగా జరగక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని 9 గంటలపాటు విద్యుత్ సరఫరా చేయాలని సొసైటీ మాజీ చైర్మన్ గాజింగం సత్తిబాబు అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలో ప్రస్తుతం వరితో పాటు మొక్కజొన్న వంటి పంటలను సాగు చేస్తున్నారన్నారు. వ్యవసాయ కనెక్షన్ల ద్వారా పూర్తిస్థాయిలో విద్యుత్ అందక పంటలు దెబ్బతినే పరిస్థితి నెలకొందన్నారు. 9 గంటలపాటు విద్యుత్ అందించాల్సి ఉండగా క్షేత్రస్థాయిలో కనీసం 7 గంటలు కూడా విద్యుత్ అందని దుస్థితి నెలకొందన్నారు. దీనిపై అధికారులు చర్యలు చేపట్టి 9 గంటలపాటు పూర్తిస్థాయిలో విద్యుత్ విద్యుత్ సరఫరా జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. మిచౌంగ్ తుపాను వల్ల నష్టపోయిన రైతులకు, ఆర్‌బికె ద్వారా అమ్మిన ధాన్యానికి ఇప్పటి వరకు రైతులకు డబ్బులు అందకపోవడం దారుణమని సత్తిబాబు ఆవేదన వ్యక్తం చేశారు. రైతుకు ఏదైనా నష్టం జరిగితే ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని స్పష్టం చేశారు.

ఎస్.ముప్పవరంలో 'జగనన్న పాల వెల్లువ'

ప్రజాశక్తి-చాగల్లు

మండలంలోని ఎస్.ముప్పవరంలో గురువారం సర్పంచ్, ముప్పిడి మహాలక్ష్మి అధ్యక్షతన పాడి రైతులతో జగనన్న పాల వెల్లువ గ్రామ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ నాతి బుజ్జి, ఎపిఎం మంగాయమ్మ, వెటర్నరీ డాక్టర్ ముఖేష్ పాడి రైతులకు పాల సేకరణపై అవగాహన కలిగించారు.

భవనాన్ని ప్రారంభిస్తున్న ఎంఎల్‌ఎ శ్రీనివాస్

హెల్త్ క్లినిక్ భవనం ప్రారంభం

ప్రజాశక్తి-పెరవలి

మండలంలోని పిట్టల వేమవరంలో రూ.23.60 లక్షల వ్యయంతో నిర్మించిన డాక్టర్ వైఎస్‌ఆర్ విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాన్ని ఎంఎల్‌ఎ జి.శ్రీనివాస్ నాయుడు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన వైద్యం అందించడానికి విలేజ్ హెల్త్ క్లినిక్‌లు ఎంతో ఉపయోగం అన్నారు. సర్పంచ్, మండా హైమావతి ఎంపిపి కె.సీతారామ ప్రసాద్, వీరమల్లు సత్యనారాయణ, వైద్యులు విజయ్ కుమార్, పొట్టి రాంబాబు, మండ చిన్న, మండ తాతారెడ్డి, సర్వోత్తమరెడ్డి పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

దాడి చేసిన వ్యక్తిపై కేసు

ప్రజాశక్తి-ఆత్రేయపురం

తనకు ఇవ్వవలసిన డబ్బులు అడిగినందుకు ఒక మహిళను కొట్టి గాయపరిచిన వ్యక్తిపై పోలీసు కేసు నమోదు చేశారు. వారి వివరాలు ప్రకారం మండలం లోని వసంతవాడ గ్రామానికి చెందిన సిర్ర విజయలక్ష్మి అదే గ్రామానికి చెందిన తానేటి ప్రసన్న కు ఇటీవల కాలంలో కొంత బంగారం డబ్బులు ఇచ్చింది. కానీ ప్రసన్న విజయలక్ష్మి వద్ద నుండి తీసుకున్న బంగారం డబ్బులు ఇవ్వకపోవడంతో విజయలక్ష్మి డబ్బులు బంగారం ఇవ్వమని ప్రసన్నను అడిగింది. ఎందుకు నీకు డబ్బులు ఇవ్వాలంటూ ఆమెపై దాడి చేసి గాయపరిచాడు . విజయలక్ష్మి కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. ఆస్పత్రి నుంచి వచ్చిన సమాచారం మేరకు గురువారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎస్.శ్రీనివాసు తెలిపారు

పెళ్లి కారుకు తృటిలో తప్పిన ప్రమాదం

ప్రజాశక్తి - జగ్గంపేట

వైజాగ్ నుంచి రాజమహేంద్రవరం వైపు వెళ్తున్న పెళ్లి కారుకి తృటిలో ప్రమాదం తప్పింది. స్థానిక హైవే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గురువారం మండలంలోని రామవరం భారత్ పెట్రోల్ బంక్ సమీపంలో పశ్చిమ గోదావరి జిల్లా నుంచి వస్తున్న టిప్పర్ లారీ డ్రైవర్ కారుని ఢీకొనడంతో పక్క భాగం ధ్వంసమైంది. కాగా ప్రమాదంలో ఎవరికీ ఎటువంటి ప్రమాదం జరగలేదని పోలీసులు తెలిపారు.

లారీ ఢీకొని విద్యార్థి మరణం

ప్రజాశక్తి-మండపేట

స్థానిక మెహర్ బాబా ఆశ్రమ సమీపంలో గురువారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ విద్యార్థి అక్కడికక్కడే మతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం.. కపిలేశ్వరపురం మండలంలోని అంగర గ్రామానికి చెందిన పడాల వీర మణికంఠ(18) అలియాస్ అఖిల్ పట్టణంలోని ఓ ప్రయివేటు కళాశాలలో ఇంటర్ సెకండియర్ చదువుతున్నాడు. గురువారం తన స్నేహితునితో కలిసి మోటార్ సైకిల్ పై మండపేట నుంచి ద్వారపూడి వైపు వెళ్తుండగా మెహర్ బాబా ఆశ్రమం వద్దకు వచ్చేసరికి ఎదురుగా వస్తున్న లారీ ఢీకొంది. దీంతో అఖిల్ లారీ చక్రాల కింద పడి అక్కడికక్కడే మతి చెందాడు. అతని స్నేహితుడు స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. మతునికి తండ్రి, తల్లి, ఇద్దరు సోదరీమణులు ఉన్నారు. రామచంద్రపురం డిఎస్‌పి రామకష్ణ, టౌన్ సీఐ అఖిల్ జామలు సంఘటన స్థలాన్ని పరిశీలించారు.

గుర్తుతెలీని వాహనం ఢీకొని ఇద్దరు మృతి

ప్రజాశక్తి-నల్లజర్ల

పుల్లలపాడు వద్ద బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో భార్యా భర్తలు మృతి చెందిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. నల్లజర్ల పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం ఏలూరు జిల్లా ఉంగుటూరు మండలం గొల్లగూడెం గ్రామానికి చెందిన వాక సత్య రమ్య (24) భర్త వాక రామకష్ణ (35) బుధవారం వారి ఇంటి వద్ద నుంచి నల్లజర్ల వస్తుండగా పుల్లలపాడు సచివాలయం వద్ద 16వ నెంబరు జాతీయ రహదారిపై వెనుక నుంచి గుర్తు తెలియని వాహనం ఢీకొంది. ఈ ఘటనలో తీవ్ర గాయాలతో రోడ్డుపై పడి ఉన్న సత్య రమ్య రామకష్ణను స్థానికులు సహకారంతో 108లో తాడేపల్లిగూడెం ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలో సత్య రమ్య మృతి చెందగా, రామకృష్ణ ఆసుపత్రిలో మృతి చెందినట్లు నల్లజర్ల పోలీసులు తెలిపారు. ఎస్ఐ టివి.సురేష్ కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

పేకాడుతున్న ముగ్గురు అరెస్టు

ప్రజాశక్తి-కడియం

వేమగిరిలోని సత్య నాగలక్ష్మి నర్సరీ సమీపంలో పేకాట శిబిరంపై దాడిచేసి ముగ్గురుని అరెస్టు చేసామని కడియం సిఐ బి.తులసీధర్ తెలిపారు. వారి వద్ద నుంచి రూ.20,100 నగదు, 52 పేక ముక్కలు స్వాధీనం చేసుకున్నామని సిఐ తెలిపారు.

సమావేశంలో మాట్లాడుతున్న డిఎస్‌పి రామకృష్ణ

నలుగురు బైకుల దొంగల అరెస్ట్

17 మోటార్ సైకిళ్లు స్వాధీనం

ప్రజాశక్తి-రామచంద్రపురం

పలు మోటార్ సైకిళ్లు దొంగతనానికి పాల్పడుతున్న నలుగురు ముద్దాయిలను రామచంద్రపురం పోలీసులు అదుపులోకి తీసుకున్నారని డిఎస్‌పి బి. రామకష్ణ తెలిపారు. ఆయన పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దీనికి సంబంధించిన వివరాలు తెలిపారు. ఈనెల 8న రామచంద్రపురం చర్చి కాంపౌండ్ లో మోటార్ సైకిల్ దొంగతనానికి గురైందన్న ఫిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేశామని దీంతో పాటుగా ఇటీవల బైకులు చోరీలు అధికమయ్యాయాన్ని దృష్టి సారించామన్నారు. జిల్లా ఎస్‌పి ఆదేశాలతో నిందితులను గుర్తించి అరెస్టు చేశామన్నారు. నిందితులు సలాది ఉదయ సాయి, పెమ్మిరెడ్డి బాల వెంకట్, అమల దాసు నాగబాబు, కొప్పిశెట్టి దిలీప్ లు వ్యసనాలకు బానిసై దొంగతనాలకు పాల్పడినట్లు పోలీసులు విచారణలో వారు అంగీకరించినట్లు డిఎస్‌పి వివరించారు. వీరు వద్ద నుంచి మొత్తం 17 మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకున్నామని అన్నారు. వాటి విలువ రూ11 లక్షల 45 వేలు ఉంటుందని అంచనా వేశారు. 17 బైకులు రామచంద్రపురం, ద్రాక్షారామ, పామర్రు, సామర్లకోట, యానం, రాయవరం, అంగర, మండపేట, ప్రాంతాల్లో దొంగిలించిన వి గా పోలీసులు గుర్తించారు. విలేకరుల సమావేశంలో రామచంద్రపురం సిఐ పి.దొర రాజు, ఎస్ఐ సురేష్ బాబు, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు. కేసును ఛేదించిన పోలీసులను జిల్లా ఎస్‌పి అభినందించినట్లు డిఎస్‌పి తెలిపారు.

మంచి జరిగితేనే ఆశీర్వదించాలి : మంత్రి వనిత

ప్రజాశక్తి-గోపాలపురం

సభలో మాట్లాడుతున్న మంత్రి వనిత

తన పాలనలో ఎవరికైనా మంచి జరిగిందని అనుకుంటేనే మళ్లీ తమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ధైర్యంగా చెప్పిన ఏకైక ముఖ్యమంత్రి వె.ఎస్. జగన్ మోహన్ రెడ్డి ఒక్కరేనని హోమ్ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత అన్నారు. గురువారం గోపాలపురం మండలంలో ఆమె విస్తృతంగా పర్యటించారు. మండలంలోని హుకుంపేట, గోపవరం, రాజంపాలెం, దొండపూడి గ్రామాల్లో సచివాలయం సిబ్బంది, వాలంటీర్లతో సమావేశమయ్యారు. పాటు పలు గ్రామాల్లో ఆధ్యాత్మిక, అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో మంత్రితో పాటు వైసిపి రాజమండ్రి ఎంపీ అభ్యర్థి డాక్టర్ గుడూరి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తానేటి వనిత మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్‌రెడ్డి రాష్ట్రంలో ప్రతి కుటుంబాన్ని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. ప్రజల ఇంటివద్దకే సంక్షేమం అందించారన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ కులమతాలకు, పార్టీలకు అతీతంగా నవరత్నాల పథకాలను ప్రతి ఇంటికీ అందించారన్నారు. జగనన్న పాద యాత్ర సమయంలో ఇచ్చిన ప్రతి హామీనీ అమలు చేశారని తెలిపారు. చంద్రబాబు హయాంలో జన్మభూమి కమిటీలకు ముడుపులు చెల్లిస్తేనే పథకాలు అందేవని గుర్తు చేశారు. చంద్రబాబు పాలనలో ప్రజలు ఇబ్బందులు పడిన వైనం, జగనన్న పాలనలో ప్రజలు సంక్షేమ పథకాలతో సంతోషంగా ఉన్న వైనాన్ని బేరీజు వేసుకోవాలన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా ప్రతి కుటుంబానికి నేడు ఆర్థిక చేయూత లభించిందని ఆమె చెప్పారు. భారతదేశ చరిత్రలో ఏ రాజకీయపార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన మ్యానిఫెస్టోను పూర్తిస్థాయిలో అమలు చేయలేదని కానీ నేడు జగనన్న 99 శాతం అమలు చేసి చూపించాడన్నారు. మహిళా సాధికారతకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించిన ఏకైక నాయకుడు జగనన్న అని తెలిపారు. నేడు ప్రతి సంక్షేమ పథకం సొమ్ము నేరుగా లబ్ధిదారుల అకౌంట్‌లో చేరుతున్నాయని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించేందుకు ప్రతి గ్రామంలో గ్రామ సచివాలయాలను ఏర్పాటు చేశారన్నారు. పుట్టింటి ఆడపడుచుగా తనపై చూపిస్తున్న ఆదరాభిమానాలకు నియోజకవర్గ ప్రజలకు, నాయకులకు రుణపడి ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

రాత్రికి రాత్రి రిజిస్ట్రేషన్లు ఎన్నికల స్టంటే

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

ధర్నా చేస్తున్న టిడిపి నాయకులు

సొంతింటి కల సాకారం కాబోతోందని ఎంతో ఆశగా ఎదురు చూసిన పేదల ఆశలపై ప్రభుత్వం నీళ్లు పోసిందని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి శ్రీనివాస్, జనసేన పార్టీ రాజమండ్రి సిటీ ఇన్‌ఛార్జ్ అత్తి సత్యనారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. పేదల ప్రజలకు ప్రభుత్వం ఇల్లు మంజూరు చేయాలని, కోర్టు అనుకూలంగా తీర్పు ఇచ్చినప్పటికీ ఆవ భూములను అర్హులకు పట్టాలు ఇవ్వకుండా... స్థలాలు పంపిణీ చేయకుండా ఎందుకు తాత్సారం చేస్తున్నారని ప్రశ్నించారు. నగర పాలక సంస్థ వద్ద గురువారం ధర్నా చేశారు. నగర పాలక సంస్థ అసిస్టెంట్ డిప్యూటీ కమినర్‌కు కలిసి పేదలకు ప్రభుత్వ ఇళ్లు, స్థలాలు మంజూరు చేయాలని కోరుతూ వినతిపత్రం అందచేశారు. అనంతరం ఆదిరెడ్డి శ్రీనివాస్, అనుశ్రీ సత్యనారాయణ మాట్లాడుతూ ఆవ భూముల విషయంలో కోర్టు తీర్పు ప్రభుత్వానికి అనుకూలంగా వచ్చిన్నప్పకీ అర్హులకు ఆ భూములను ఎందుకు పంపిణీ చేయడం లేదని ప్రశ్నించారు. ఎందుకంటే ఆ భూములు నివాస యోగ్యం కాదన్న సంగతి ప్రభుత్వానికి, ఆ పార్టీకి చెందిన రాజమండ్రి ఎంపీ మార్గాని భరత్ రామ్‌కు చాలా బాగా తెలుసనానరు. తాడి చెట్టు లోతు ఉన్న ఆ భూములను ఇస్తే ప్రజలే తిరగబడతారన్న భయంతోనే పంపిణీ చేయడం లేదని చెప్పారు. వైసిపి ప్రభుత్వం ప్రజల ఆశలతో ఆటలాడుతోందని, ఇళ్లూ... ఇళ్ల స్థలాలు ఇస్తామని నమ్మించి ఎప్పటికప్పుడు మోసం చేస్తోందని ఆరోపించారు. టిడిపి హయాంలో షేర్ వాల్ టెక్నాలజీతో అర్హులైన పేదల కోసం నిర్మించిన ఇళ్లను వారికి పంపిణీ చేయకుండా శిథిల స్థితికి చేర్చిన ఘనత జగన్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. నగరానికి సుమారు 20 కిలోమీటర్ల దూరంలో నివాసయోగ్యం కాని ప్రాంతంలో స్థలాలు ఇస్తే పేద ప్రజలు ఇళ్లు ఎలా నిర్మించుకుంటారని ప్రశ్నించారు. ఆ ప్రాంతంలోకి నిర్మాణ సామగ్రి తరలించేందుకు, నీటి సదుపాయం కానీ లేదని అందువల్లే నిర్మాణాలు చేపట్టేందుకు అనుకూలంగా లేదని సంబంధిత శాఖ అధికారులు కూడా నివేదిక ఇచ్చినట్టు ఆయన తెలిపారు. బూరుగుపూడి నియోజకవర్గంలోని ఆవ భూమిని ఎంపీ మార్గాని భరత్ రామ్ తక్కువ రేటు ఉన్న భూములను ఎక్కువ రేటుకి కొనుగోలు చేయించి వ్యాపారం చేసుకున్నారని ఆరోపించారు. ఆ విషయాన్ని అక్కడి ప్రజలే చెబుతున్నారన్నారు. ఆ భూముల విషయంలో ఎంపీ భరత్‌రామ్ పెద్ద అవినీతి చేశాడని, ఆ విషయం అందరికీ తెలిసిందేనన్నారు. ఆ స్థలం నివాసానికి పని రాదని కొంతమంది గతంలో కోర్టును ఆశ్రయించారని గుర్తు చేశారు. ప్రభుత్వ ఇళ్లకు సంబంధించి రాత్రికి రాత్రే రిజిస్ట్రేషన్లను పూర్తి చేయడాన్ని చూస్తుంటే అది ఎన్నికల స్టంట్‌గానే కనిపిస్తోందన్నారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్, నగర టిడిపి అధ్యక్షులు రెడ్డి మణేశ్వరరావు, రాజమండ్రి పార్లమెంట్ కమిటీ ఉపాధ్యక్షుడు మజ్జి రాంబాబు, నగర టిడిపి ప్రధాన కార్యదర్శి బుడ్డిగ రాధ, ఉపాధ్యక్షుడు ఉప్పులూరి జానకి రామయ్య, తెలుగు మహిళ రాజమండ్రి పార్లమెంట్ అధ్యక్షులు మాలే విజయలక్ష్మి తదితరులు మాట్లాడారు.

రూ.1,158 కోట్లతో అభివృద్ధి పనులు

ప్రజాశక్తి-రాజానగరం

రాజానగరం నియోజకవర్గంలో 2019 నుండి 2023 వరకూ రూ.1,158 కోట్ల అభివృద్ధి కార్యక్రమాలు, రూ.1,146 కోట్లతో సంక్షేమ పథకాలు ఫలాలు అందించామని రాజానగరం ఎంఎల్ఎ జక్కంపూడి రాజా అన్నారు. గురువారం రుడా ఛైర్మన్ రౌతు సూర్యప్రకాశరావుతో కలిసి ఆయన పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. జల్ జీవన మిషన్ పథకంలో ఫరిజిల్లిపేటలో రూ.63 లక్షలు, కానవరంలో రూ.99 లక్షల నిర్మించిన ఓవర్‌హెడ్ ట్యాంక్, తోకాడలో రూ.78.5 లక్షలతో జగనన్న కాలనీలో పైప్‌లైన్ పనులు, రూ.20 లక్షలతో నిర్మించిన ఎస్‌సి కమ్యూనిటీ హాల్, రూ.25 లక్షల రుడా నిధులతో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌ను ప్రారంభించారు. రాజానగరం జాతీయ రహదారి చాగల్నాడు కాలువపై చక్రద్వారబంధం వెళ్లేందుకు రూ.20 లక్షలతో అదనపు వంతెనకు, తోకాడలో జల్‌జీవన్ మిషన్ పథకంలో రూ.78.54 లక్షల నిర్మించనున్న ఓవర్ హెడ్ ట్యాంకు, రూ.50 లక్షలతో చెరువు అభివద్ధికి రిటైనింగ్ పనులకు శంఖుస్థాపన చేశారు. దీనిలో మండల కన్వీనర్ దూలం పెద్ద, మందారపు వీరాజు, జెడ్‌పిటిసి వాసంశెట్టి పెదవెంకన్న, గండి నానిబాబు, ఉండమట్ల రాజు, గంగిశెట్టి సోమేశ్వరావు, వేమగిరి కృష్ణ, ముక్కినాడ సాయిరాం, సంగీత సత్తిబాబు, నీలపాల శివరామ కృష్ణ, అడబాల దుర్గారావు, వేగిశెట్టి వెంకట చక్రధర్, సంగీత శ్రీను పాల్గొన్నారు.

శంఖుస్థాపన చేస్తున్న ఎంఎల్ఎ రాజా, రౌతు సూర్యప్రకాశరావు

శిథిల వ్యర్థాలతో ఇబ్బందులు

ప్రజాశక్తి -దేవరపల్లి

దేవరపల్లి ఊరు శివారు పల్లంట్ల రోడ్డులో రోడ్డు పక్కనే పోస్తున్న ఇల్లు పడగొట్టిన వ్యర్థాలు, చెత్తాచెదారం కార్మికుల పాలిట శాపంగా మారుతున్నాయి. బుధవారం సత్య సాయి బాబా గోదావరి మంచినీరు పల్లంట్లకు సరఫరా చేసే పైపులైను లీకు రావడంతో రోడ్డు పక్కన చెత్త పెద్ద ఎత్తున ఉండటం దాని కిందనే పైప్ లైన్ మరమ్మత్తు చేయడానికి అక్కడ ఉన్న చెత్తను తొలగించడానికి కార్మికులు నానా అవస్థలు పడ్డారు . చెత్తలో మెడికల్ వేస్ట్ చిరంజీలు సూదులు ఇతరత్రా చెత్త ఉండడంతో చాలా ఇబ్బందులు పడ్డారు. దేవరపల్లి పల్లంట్ల వెళ్లే మార్గంలో రోడ్డుపక్క చెత్త వేయవద్దని కార్మికులు కోరుతున్నారు.

రోడు పక్కనే వేసిన శిథిల వ్యర్థాలు

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-యంత్రాంగం

కడియం వార్షిక విద్యుత్ మరమ్మతుల నిమిత్తం కడియపులంక లోకల్ ఫీడర్లకు శుక్రవారం విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తామని రూరల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ దాట్ల శ్రీధర్ వర్మ తెలిపారు. దీంతో కడియం మండలంలోని కడియపులంక, బుర్రిలంక, వెంకాయమ్మపేట, దోసాలమ్మ కాలనీ గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగునని, కావున వినియోగదారులు ఈ అసౌకర్యాన్ని గమనించి విద్యుత్ శాఖ సిబ్బందికి సహకరించాలని కోరారు.

పెరవలి మండల పరిధిలోని ఖండవల్లి ఫీడర్, మల్లేశ్వరం ఫీడర్ మరమ్మతులు ట్రీ కటింగ్ కారణంగా ఖండవల్లి, అన్నవరప్పాడు, పిట్టలవేమవరం, నల్లాకులవారిపాలెం పరిసర ప్రాంతాలకు శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు అంతరాయం కలుగుతుందని ఇఇ బి.వీరభద్రరావు. నిడదవోలు, ఎఇ డేవిడ్ నిచ్చల్ తెలిపారు. వ్యవసాయ విద్యుత్ సమయాలు ఉదయం 5 గంటల నుంచి 8 గంటల వరకు, మధ్యాహ్నం ఒంటి గంట నుంచి సాయంత్రం 6 గంటల వరకు మార్చినట్టు చెప్పారు.

ఉండ్రాజవరం నిడదవోలు సబ్ స్టేషన్‌లో వార్షిక మరమ్మతుల నిమిత్తం శుక్రవారం మండలంలోని కెవి.మోర్త, ఉండ్రాజవరం, పాలంగి, వేలివెన్ను పరిసర గ్రామాల్లో వ్యవసాయ ఫీడర్లుకు ఉదయం 6 గంటల నుంచి మధ్నాహ్నం 2:00 గంటల వరకూ మార్పు చేసినట్టు ఎపిఇపిడిసిఎల్ ఇఇ బి.వీరభద్రరావు తెలిపారు.

రాజమహేంద్రవరం కెవి.కాటన్ సబ్ స్టేషన్ పరిధిలో మరమ్మతుల నిమిత్తము బొమ్మూరు, రాజవోలు, ఎఎంజి, రమాదేవి గార్డెన్, గాయత్రీనగర్, శ్రీయగార్డెన్, ప్రశాంతి నగర్, ఎంఆర్ఒ ఆఫీస్, ఇందిరమ్మ కాలనీ, వడ్డి వీరభద్రనగర్, పాతబొమ్మూరు, కొత్తపేటలో విద్యుత్‌కు అంతరాయం కలుగుతుందని ఇఇ నక్కపల్లిశామ్యూల్ తెలిపారు.

తహశీల్దారును సత్కరిస్తున్న నాయకులు, సిబ్బంది

తహశీల్దారు రవీంద్రనాథ్‌కు ఘనంగా వీడ్కోలు

ప్రజాశక్తి -గోపాలపురం

తహశీల్దారు బి.రవీంద్రనాథ్ చేసిన సేవలు ఎనలేనివని డిప్యూటీ తహశీల్దార్లు ఎస్.కృష్ణ, బి.ప్రదీప్ కుమార్ అన్నారు. ఇటీవల గోపాలపురం నుంచి బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం బదిలీపై వెళ్లిన రవీంద్రనాథ్‌ను గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంతకాలం ఆయన కలిసి పని చేసిన విధానం, ప్రతి ఒక్కరితో కలిసి పనిచేసిన తీరు మంచితనాన్ని సిబ్బంది గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు పి.శ్రీనివాస్, కె.శ్రీనివాస్, జివివి.లక్ష్మి, మురళి, కాంతారావు, ప్రసాద్, కాశీం, ఊహ, సిబ్బంది సునీత పాల్గొన్నారు.

జిల్లా ప్రధాన న్యాయ అధికారి వారి కార్యాలయము
తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం

<u>పత్రికా ప్రకటన ది. 16-02-2024</u>

శ్రీ భట్లంకి శ్రీనివాసరావు, జూనియర్ అసిస్టెంట్, అదనపు జె.ఎఫ్.సి.ఎమ్. కోర్టు, అమలాపురం, మీరు స్పెషల్ మొబైల్ జె.ఎఫ్.సి. మేజిస్ట్రేట్ కోర్టు, కాకినాడ నందు పనిచేయుచున్న కాలంలో మూడు సంవత్సరములు పైచిలుకు విధులకు గైరుహాజరు అయినందున మీ మీద డి.ఇ. ఫైల్ నెంబర్ 01/2021 నందు శాఖాపరమైన విచారణ జరిపి 31-01-2024 ఉత్తర్వులు ప్రకారము మిమ్ములను శాశ్వతంగా ఉద్యోగం నుండి తొలగించి ఉన్నారు. కావున మీకు పత్రిక ప్రకటన ద్వారా తెలియజేయుచున్నాము.

జిల్లా ప్రధాన న్యాయమూర్తి
తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం

మందులు అందజేస్తున్న అప్పారావు

పేదల సంపూర్ణ ఆరోగ్యమే టిడిపి ధ్యేయం

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

పేద, మధ్య తరగతి ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యమే తమ ధ్యేయమని మాజీ ఎంఎల్‌సి ఆదిరెడ్డి అప్పారావు అన్నారు. 40, 41 డివిజన్లకు సంబంధించి స్థానిక కోటిలింగాల పేటలోని అంబేద్కర్ విగ్రహం వద్ద భవాని చారిటబుల్ ట్రస్ట్, వాసవిశ్రీ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ఆధ్వర్యంలో గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. మాజీ ఎంఎల్‌సి ఆదిరెడ్డి అప్పారావు ముఖ్య అతిథిగా హాజరై వైద్య శిబిరం ప్రారంభించారు. వైద్య పరీక్షలు చేయించుకున్న వారికి ఛాంబర్ మాజీ అధ్యక్షులు దొండపాటి సత్యంబాబు, మాజీ కార్పొరేటర్ మర్రి దుర్గా శ్రీనివాస్ తదితర నాయకులతో కలిసి అవసరమైన వారికి మందులు అందచేశారు. అనంతరం ఆదిరెడ్డి అప్పారావు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ప్రజల ఆరోగ్యం కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినట్టు చెప్పారు. చంద్రన్న బీమా ద్వారా లక్షలాది మందిని ఆదుకున్నట్టు చెప్పారు.

గృహ నిర్మాణాలను పరిశీలిస్తున్న డిఇ

ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి

ప్రజాశక్తి-తాళ్లపూడి

జగనన్న ఇళ్ళ నిర్మాణాలు చేపట్టిన ప్రతి లబ్ధిదారుడు పనులు వేగవంతం చేయాలని గృహ నిర్మాణ శాఖ డిఇ శ్రీనివాస్ అన్నారు. మండలంలోని ఐదు గ్రామాల ప్రజలకు కేటాయిల్చఇన సూరయ్య పేట శివారులో గృహాలను ఆయన గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఈయన మాట్లాడుతూ ఈ సముదాయంలో లబ్ధిదారులు ఇప్పటివరకు 50 శాతం మంది నిర్మాణాలు పూర్తి చేసుకున్నారని వారందరికీ ఆయా నిర్మాణాల ప్రకారం బిల్లులు కూడా మంజూరు చేసి చెల్లింపులు జరుపుతున్నామని అన్నారు. మిగిలిన లబ్ధిదారులు కూడా వెంటనే నిర్మాణాలు పూర్తి చేసుకునే విధంగా తమ సిబ్బందితో అవగాహన కల్పిస్తున్నారు. ఆయన వెంట ఎఇ సుబ్బరాజు, సిబ్బంది సుధాకర్ తదితరులు ఉన్నారు.

అక్షరాస్యతపై అవగాహన

ప్రజాశక్తి-ఆత్రేయపురం

ఆత్రేయపురం ఎస్‌బిఐ ఆధ్వర్యంలో గురువారం ఆర్థిక, మరియు అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమం నాబార్డ్ వారి సౌజన్యంతో వాడపల్లి, లొల్లి, ఉచ్చిలి, కట్టుంగ గ్రామాలలో చేపట్టారు.. ప్రజలకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించేందుకు రాజమహేంద్రవరం కళాకారులు విభూతి బ్రదర్స్ వారిచే మెజీషియన్, మ్యాజిక్ షోలు వంటి పలు ప్రదర్శనలు అక్షరాస్యత అవగాహన కళా ప్రదర్శన నిర్వహించారు ఈ సందర్భంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆత్రేయపురం శాఖ మేనేజర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు బ్యాంకులపై బీమా సదుపాయాలు నగదు రహిత లావాదేవీలపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు.

ఒరిజినల్ దస్తావేజులు పోయినవి

రాయుడు బ్రహ్మానందం (లేటు) గారి కుమారుడు రాయుడు చంద్రకుమార్, రాజమహేంద్రవరం, ఆర్యాపురం, డోర్ నెంబర్ 12-4-6 నివాసినైన నా యొక్క ఒరిజినల్ దస్తావేజులు, విశాఖపట్నం సబ్బవరం సబ్ డివిజన్ గుల్లేపల్లి గ్రామం తాలూకు మెట్టు సర్వే నెం. 81/1, 5, 6, 7, 10 to 13 మరియు సర్వే నెం. 83/1 to 5లో చెందిన నెం. 68 ప్లాటు స్థలం చెందిన అనగా 200 చ॥గ॥ 168 చ॥మీ॥ విస్తీర్ణం గల ఆస్తి దస్తావేజులు దివి. 10-2-2024న నా యింటి నుండి అనగా ఆర్యాపురం నుండి దేవీచౌక్‌నకు నేను నా మోటారు సైకిల్‌పై జిరాక్స్ నిమిత్తం వెళ్ళుచుండగా మార్గమధ్యలో పడిపోయినవి. కావున దొరికినవారు ఈక్రింది అడ్రసుకు తెలియజేయవలసిందిగా కోరుచున్నాను.

రాయుడు చంద్రకుమార్
S/o. బ్రహ్మానందం (లేటు), డోర్ నెం.12-4-6
ఆర్యాపురం, పూజా ప్లాజా అపార్టుమెంటు
ఫ్లాట్ నెం. టి1, రాజమహేంద్రవరం
సెల్: 9848179154

దస్తావేజులు పోయినవి

తూర్పుగోదావరి జిల్లా, కడియం మండలం, కడియపులంక గ్రామానికి చెందిన బచ్చు శ్రీదేవి (శ్రీలక్ష్మి), భర్త: బచ్చు శ్రీనివాస్ (లేటు) అను నాకు, సదరు జిల్లా కోరుకొండ మండలం, బూరుగుపూడి గ్రామం **సర్వే నెంబర్లు 459/4ఎ, 4సి** లలో గల 38 సెంట్లు భూమికి సంబంధించిన 3126 మరియు 3121 నెంబర్లు గల ఒరిజినల్ దస్తావేజులు కడియపులంక నుండి కడియం వెళుతుండగా మార్గమధ్యలో పడిపోయినవి. దొరికినవారు క్రింది చిరునామాలో సంప్రదించాలని కోరుతున్నాము.

బచ్చు శ్రీదేవి (శ్రీలక్ష్మి)
డోర్ నెం. 9-36, కడియపులంక,
కడియం మండలం, తూర్పుగోదావరి జిల్లా
సెల్: 93907 08706

In the Court of the Hon'ble IInd Addl. Dist. Court, Amalapuram
E.P. No. 676 of 2020 in ARC No. 31 of 2014

Between:
M/s. Shriram City Union Finance Ltd., Razole Branch, rep. by its Regional Manager cum GPA Sri. D.Ram Mohan. ...D.Hr
Vs
Undapalli Rama Krishna & Others ...J.Drs

2nd J.Dr: Undapalli Varalakshmi, W/o. Rama Krishna, D.No. 1-18, Near Cheruvu, Kesavadasupalem, Sakhinetipalli Mandal.

The above named D.Hr company has instituted the above EP against you, and the same stands posted to **27-02-2024 at 10.30** AM for your appearance, you are hereby required to appear personally or through advocate attend before this Hon'ble court at 10.30 AM and file your objections if any, failing which the matter will be heard and determined in your absence exparte as per Law.

//By the orders of the Hon'ble court//

Amalapuram
Dt.12-02-2024

D.V.V.S.MURTHY
Advocate, Amalapuram
Cell: 9848344577

In the Court of the 9th Additional District Judge (MACT) at Kovvur, W.G.Dt.
M.V.O.P. No. 45/2022

Between:
1. Sri. Sankavarapu Venkatesh ...Petitioner
AND
1. Sri. Baladev Uraon and Others ...Respondents

Notice to 1st and 2nd Respondents

1st Respondent: Baladev Uraon, S/o. Ramdular Oran, aged 31 years, Male, Hindu, Driver of Lorry bearing No. KL 01 AF 8311, R/o. Ward No-5, Husaru Post, Kariwadih Post, Kharunundhi Bhaluhi, Jharkhand.

2nd Respondent: Gunasekaran Sundreswaran, S/o. Sundreswaran, aged 40 years, Male, Hindu, Owner of Lorry bearing No. KL 01 AF 8311, R/o. D.No. 7-10-7, Auto Nagar, Rajahmundry, E.G.Dt.,

In the above matter you are the 1st and 2nd Respondents and for your appearance the case was posted **to 18-03-2024.** On that day you can appear on your own or through an Advocate before the Hon'ble Court at 10.30 A.M. Hence the case is decreed against you in your absence.

(Order of the Hon'ble Court)

KODURI NARASIMHA RAO
Advocate, Kovvur
Cell: 9440130579

మహారాజశ్రీ 1వ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
O.S. No. 269/2023

Between:
1. Maharaja Marketing, Represented by its Proprietor Mr. Rajput Ajitpal Singh Deora, Son of Ganapathi Sing Deora
2. Mr. Rajaput Ajitpal Singh Deora ...Plaintiffs

AND

1. M/s. Somsu Marketing Pvt. Ltd., C/o. #6-10, Canal Road, Gopalapuram, Ravulapalem Mandal.
2. Gudimetla Sarath, rep. by its Director of Company, C/o. #6-10, Canal Road, Gopalapuram, Ravulapalem Mandal.
3. Natarajan Raja Gopalan, rep. by its Managing Director of Company, C/o. #6-10, Canal Road, Gopalapuram, Ravulapalem Mandal.

...1, 2, 3 Defendants

పై నెంబరు దావాలో 1, 2, 3 ప్రతివాదులు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 06-3-2024 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

కె.భరణికుమార్
రాజమండ్రి **ఎ.సాయికిరణ్‌కుమార్**
16-2-2024 అడ్వకేట్స్, రాజమండ్రి